**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 15.03.2026** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. నాలుగు రాష్ట్రాలతో పాటు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు ప్రకటించింది.
2. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలి ప్రసంగంతో రేపటి నుండి తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమవేశాలు ప్రారంభం కానున్నాయి.
3. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ పి జీ సరఫరాను పర్యవేక్షించేందుకు 24 గంటలూ పనిచేసే కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పౌర సరఫరాల శాఖ ప్రారంభించింది.
4. రాష్ట్రంలో వారం రోజుల పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

..........................................................

**అసెంబ్లీ ఎన్నికలు**

4 రాష్ట్రాలతో పాటు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలకు, పశ్చిమ బెంగాల్ లో 294 స్థానాలకు, కేరళలో 140 స్థానాలకు, అస్సాం 126 స్థానాలకు, పుదుచ్చేరిలో 30 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పుదుచ్చేరితో పాటు 4 రాష్ట్రాల శాసనసభల పదవీ కాలం మే,

జూన్ నెలలో ముగుస్తుంది. ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేయటంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

.........పిఐబి

**ASSEMBLY SESSION**

రేపటి నుంచి తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. తొలి రోజు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం బుధవారానికి వాయిదా పడతాయి. 18న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. 19న ఉగాది కావడంతో 20 వ తేదీన వార్షిక బడ్జెట్ ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టనున్నారు. 21న రంజాన్, 22వ తేదీ ఆదివారం కావడంతో సభ తిరిగి 23న ప్రారంభమయ్యే అవకాశం ఉంది. తొలి రోజు గవర్నర్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడిన వెంటనే సభా కార్యక్రమాలను నిర్ణయించడానికి "మంత్రి మండలి" సమావేశం కానుంది. ఈ నెల 30 వరకు సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

...........డెస్క్

**LPG – COMMAND CONTROL**

రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాను పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించినట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది. ఇది 24 గంటలు పనిచేస్తుందని పేర్కొంది. రియల్‌టైమ్‌లో జీపీఎస్ ట్రాకింగ్‌తో అన్ని జిల్లాల్లో గ్యాస్ నిల్వలు, రవాణా, పంపిణీని పర్యవేక్షిస్తుందని తెలియచేసింది. నిల్వ తక్కువ ఉన్న ప్రాంతాలనూ గుర్తిస్తుందని, 1967 టోల్-ఫ్రీ నంబర్ ద్వారా వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరిస్తుందని పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలియచేశారు.

.......DESK

**ఆయిల్ పామ్**

ఏప్రిల్ నెలాఖరుకు గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈరోజు ఖమ్మం జిల్లా అంజనాపురంలో ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఆయిల్ పామ్ విస్తరణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు..

........PTC, khammam

**వాకిటి శ్రీహరి**

రాష్ట్ర ప్రగతిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో  జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కొన్ని యేండ్లు గా మరుగున పడిన అనేక అంశాలకు ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారం దొరుకుతుందని అన్నారు..

....పిటిసి, Mahabubnagar

**హాకీ**

హైదరాబాద్ లోని గచ్చిబౌలీ హాకీ స్టేడియంలో నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫైయింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలు తెలంగాణ క్రీడారంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి.

ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారు. ఆగస్టు 14 నుంచి 30 వరకు నెదర్లాండ్స్, బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించారు. ఈ పోటీల్లో భారత్‌తో పాటు ఆస్ట్రియా , ఇంగ్లాండ్ , ఇటలీ , కొరియా, స్కోట్లాండ్ , ఉరుగ్వే, వేల్స్ దేశాల జట్లు పాల్గొన్నాయి.

ఈ పోటీల కోసం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్ ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు.

.......PN

**హరీష్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను చిన్న చూపు చూస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగ,ఉపాధ్యాయుల బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరహార దీక్ష చేపట్టారు. వారికి హరీష్ రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పెండింగ్ డిఏ లు ఇస్తామని హామీలు ఇచ్చి, ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు.

....పీటీసీ సిద్దిపేట జిల్లా

**వేములవాడ**

కుల మతాలకు అతీతంగా అభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ..

**ఆది శ్రీనివాస్ బైట్ ..........**

.........పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**వాతావరణం**

ఈరోజు నుండి వచ్చే వారం వరకు రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం వెల్లడించింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని యెల్లో అలెర్ట్ జారీ చేసింది. రేపటి నుండి మరిన్ని జిల్లాలకు ఈ హెచ్చరిక వర్తిస్తుందని, ఈనెల 18, 19 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. హైదరాబాద్ లో రేపు సాయంత్రం లేదా రాత్రి వేళల్లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని కూడా పేర్కొంది. ఇక, రాబోయే 5 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల మేర క్రమంగా తగ్గుతాయని కూడా వాతావరణ కేంద్రం తెలియజేసింది.

.......పీఎన్

## BHADRADRI – CSR FUNDS

భద్రాచలంలో ఈ నెల 27న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సంస్థల సహకారం అవసరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్.. ఆయా సంస్థలు గతంలో అందించిన సహాయ సహకారాలను వివరించారు.

......... PTC